వాస్తవానికీ, పంచశీలకూ భిన్నమైన చైనా వైఖరులు

భారతదేశ పరిస్థితుల అవగాహనలో యితర సోషలిస్టురాజ్యాలకూ చైనాకూగల వ్యత్యాసం

భారత - చైనాదేశాలు 1954 లో పంచశీలాలను రూపొందించి, శాంతికోసం పరితపిస్తున్న ప్రపంచానికి గొప్ప సేవ చేశాయి. పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులకూ, మన దేశంలోని అభివృద్ధి విరోధక వర్గాలకూ ఈ విషయం ఆనాడూ నేడూకూడ కంటగింపుగానేవుండి పోయింది. చైనా పంచశీలాలను ఉల్లంఘించినందువల్ల ఆ మహత్తర మాత్రాల విలువేమీ తగ్గిపోలేదని, పైగా జాతీయ స్వాతంత్ర్య సంరక్షణకూ, ప్రపంచ వ్యవహారాలలో గౌరవ ప్రతిష్ఠలు నిల్పుకొనడానికి కృషిచేస్తున్న భారతదేశానికి ఆ మాత్రాలు అమూల్యమైనవనీ ఇటీవలి ఘటనలు మరింత గట్టిగా ధ్రువపర్చాయి.

పంచశీల లెనిన్ మహాశయుడు ప్రతి దేశాల్లో పునర్నిర్మాణ దశలోనూ తీసుకొచ్చిన శాంతియుత సహజీవన సిద్ధాంతానికి ప్రతిరూపం మాత్రమే. మన దేశంలో మహా దేశాలు మంచి యిరుగు పొరుగు దేశాలుగా మనగల్గడానికి మహోత్సాహంతో భారత ప్రధాని ఈ పంచశీలను ప్రతిపాదించారు. కమ్యూనిస్టేతర ప్రపంచంలోని పెద్దదేశాల జాతీయుల్లో ఈ సూత్రాలను మూల రాజ్యాంగ విధానంగా అంగీకరించిన ప్రథముడు ఆయనే.

చైనా కమ్యూనిస్టులు తమ సామ్రాజ్య వ్యతిరేక సంప్రదాయాలను సర్వదా మనవం చేసుకుంటూ, భారత కమ్యూనిస్టులు పూర్ణ సహకారంతో, సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలో విజయవంతంగా పయనిస్తారని, భారత కమ్యూనిస్టులం భావించాం గానే ఆశించాం.

అయితే ఈ సామ్రాజ్య వ్యతిరేక శంఖప్రదాయం తప్పుదారిన పెట్టబడింది. భారత-చైనా సంబంధాలను అధ్యాన్నం చేయడానికి, ప్రస్తుత ప్రపంచపరిస్థితులను భంగం గావించడానికి, ఇది మనుగుగా మారబడింది. అంతటితో ఆగలేదు. చైనా విముక్తి సైన్యాల సామ్రాజ్యవ్యతిరేక చైతన్యాన్ని మన ఇరుదేశాల పరిహద్దు వివాదం వైపు మరలించడం కూడా జరిగింది.

గత అక్టోబరు మాసంలో పరిహద్దు పరిస్థితి అత్యంత క్లిష్టతను చేరుకున్న దశలో, వారి "పీపుల్స్‌డైలీ" పత్రిక తన సంపాదకీయంలో ఈ విధంగా వ్రాసింది:

"ఎడతెగ దురాక్రమణ పనులను ప్రతిఘటించడంలో రాటు తేలిన వీర చైనా సైన్యాన్ని, వారి స్వంత భూభాగాన్నుండి గెంటివేయడం యెవ్వరి తరమూ కాదని భారత ప్రధానిని హెచ్చరించ తలపెన్న సమయ మాసన్నమైంది. (మన నిండండి. అప్పటికే చైనా సైన్యాలు మాక్ మాహన్ రేఖను దాటి భారత భూభాగంలో ప్రవేశించాయి-రచయిత.)

"గతంలో చైనానుండి తరిమి వేయబడినవారు జపాను సామ్రాజ్యవాదులూ, అమెరికన్ సామ్రాజ్యవాదులూమాత్రమే కనేది చారిత్రక సత్యం. చైనా భూభాగంపై కాలూన్నా సాహసించే విదేశ దురాక్రమణ పనలకెవ్వరికైనా సరే పట్టే దుర్గతియే పడుతుంది. మా యీ హెచ్చరిక పూర్వక పలహారం నిరాకరించి తలపెట్టే ఉన్మాదులెవరన్నా వుంటే, వారిని మరోసారి ప్రయత్నించి చూడదలుచుకోండి. చరిత్ర తెలుగు లేని తీర్పు నిచ్చితీరుతుంది.

"ప్రజా విముక్తి సైన్యాల నాయకులు భారత-చైనా పరిహద్దులలో రక్షణపు జాగ్రతతో వుండాలి...

"మన భూభాగాల సంరక్షణ, తొలుదురుదెబ్బ తీయడానికి సంసిద్ధత, ఇదే మా పవిత్ర బాధ్యత."

భారత-చైనా వివాదాన్ని జపాను దురాక్రమణతోగానీ, తమ బంధువైన చాంగ్ కై షేక్‌ను వెనుకవేసుకుంటూ చైనా భూభాగాన్ని కబళించజూచే అమెరికన్ సామ్రాజ్యవాదుల ధోరణితోగాని పరిపోల్చడం చరిత్రను వక్రంగా చిత్రించడం మాత్రమే.

ఈ ఘటనలవల్ల వాస్తవ చారిత్రకంగా వున్న వాస్తవ వ్యత్యాసాన్ని విస్మరించి, ప్రపంచ కమ్యూనిస్టు లందరికీ యెంతో విస్పష్టంగా వున్న ఈ లేఖనాలను చూడనిరాకరించి వారు భారత ప్రజల సామ్రాజ్య వ్యతిరేక మనోభావాల్ని చైనా వ్యతిరేక భావాలుగా చిత్రిస్తూ, తమ దేశప్రజల, సైనికుల సామ్రాజ్యవాద వ్యతిరేకతను, భారత వ్యతిరేక వున్మాదంలోకి దింపుతున్నారు.

చైనా దురవగాహన

చైనావారి యీ అవగాహన చారిత్రక అనుభవానికి, కమ్యూనిస్టు సూత్రాలకు కూడా విరుద్ధమైనది

అయితే, వారు తమ యీ యెత్తుగడలకు పూర్తిగా కొన్ని సైద్ధాంతిక సమర్థనలను రూపొందించి పెట్టుకున్నారు. భారత ప్రభుత్వంతో తాము వ్యవహరించిన రీతియే పనైన మార్క్సిస్టు - లెనినిస్టు విధానమని వారిస్తున్నారు. మరోఅడుగు ముందుకుసాగి సోవియట్ యూనియన్, బూర్జువా రాజ్యాంగ వేత్త నెహ్రూని బలపర్చుతూవుందనీ, సోదర సోషలిస్టు దేశమైన తమను తెగనాడుతూవుందనీ కూడ వారు విమర్శలకు పూనుకుంటున్నారు. "కుహనా మార్క్సిస్టులు - లెనినిస్టులూ" అని భారత కమ్యూనిస్టులను కూసించుతున్నారు.

సామ్రాజ్య వ్యతిరేక పోరాట దశలోను, సూత్రంగా విముక్తి పొందిన వృద్ధి చేసుకోవడంద్వారానూ మాత్రమే వారికి తోడ్పడగలవు.

ఉజ్వలమైన సోషలిస్టు విజయాలతో ప్రభావితులై మాత్రమే ఈ దేశాల ప్రజలు సామ్రాజ్యవాదుల దెవరింపులకు, బెల్లింపులకు లోనుగాకుండా, తమ జీవిత లాభకరమో గుర్తించి నూతనోద్యోగంతో పురోగమించుకూ వుండటం నేటి యుగ ధర్మం.

మాటలకూ-చేతలకూ తేడా

చైనావారి మరో అత్యంత ప్రమాదకరమైన అవగాహన ఏమిటంటే, మరో దేశంలో జాతీయ బూర్జువా వర్గం సామ్రాజ్యవాదులతో సఖ్యత నెరపుకూ వుండంటూ, ఆదేశ విధానాలపైపోరాటం సాగించే మార్క్సిస్టు - లెనినిస్టు బాధ్యతలను తమపైనే వేసుకోవడం. వారి సిద్ధాంతంద్వారా తమ పైనికి ఇర్కలను సమర్థించుకో జూస్తున్నారు.

వారు మాటలలో మాత్రమే జాతీయ బూర్జువావర్గద్వంద్వ స్వభావాన్ని అంగీకరిస్తున్నారు. ఆచరణలోకి వచ్చేసరికి అందుకు పూర్తిగా విరుద్ధమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారు.

భారత జాతీయ బూర్జువా వర్గం తన తటస్థ విధానాన్ని ఆధారంగా చేసుకొని సోషలిస్టు - పెట్టుబడిదారీ రాజ్యాలు రెండింటినుండి ఆర్థిక సహకారాన్ని విజయవంతంగా సాధించుతున్న విషయాన్నీ, ఇది ప్రధానంగా తన జాతీయ స్వాతంత్ర్యాన్ని పణంగా ఒడ్డకుండానే సాధించ గల్గుతున్న విషయాన్నీ మనం గుర్తించాలి సోషలిస్టు దేశాలు భారత దేశానికి తోడ్పడడం చైనావారి కంటగా యున్నంలేదు. పెట్టుబడిదారీ దేశాలనుండి ముఖ్యంగా అమెరికానుండి వస్తున్న ఆర్థిక సహాయాన్ని లెక్కగట్టి ఆమోదాలోనే భారత దేశం చైనా వ్యతిరేకతను పెంచుకొంటున్నదని అతిశయోక్తులతో గూడినవాదనలు చేస్తున్నారు. "సామ్రాజ్యవాదులతో సహకారం పెరిగిన కొలది" చైనా వ్యతిరేకత ప్రబలుతున్నట్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది పూర్తిగా వక్ర చిత్రీకరణ మాత్రమే.

భారతదేశం సోషలిస్టు దేశాలతో ఘర్షణ పడుతున్నదనడానికి, వారు మరో తప్పు వుదాహరణను చూపెడుతున్నారు. బూర్జువా వర్గ స్వాయత్తాన్ని భారతదేశం, చైనా ప్రజాపబ్లిక్ తన భూభాగానికి సంబంధించి పెట్టిన కోర్కెల నాపెడింపక పోవడాన్ని వారు సోషలిస్టురాజ్యాల పట్ల శత్రుచైతన్యంగా చిత్రిస్తున్నారు.

మరే సోషలిస్టు దేశమూ, భారతదేశం పట్ల యిలాంటి అవగాహనను ప్రదర్శించడంలేదు. చైనాచేస్తున్న ఈ వాదాన్ని సమర్థించ బూనుకుంటున్న ఒక్క ఆల్బేనియా మాత్రమే. సోషలిస్టు దేశాలన్నీ భారత-చైనా వివాదాన్ని పరస్పర విరుద్ధమైన జాతీయ కోర్కెల మూలంగా యేర్పడిన సరిహద్దు వివాదంగా చూస్తున్నాయే తప్ప, భారతదేశపు సోషలిస్టు వ్యతిరేక పోకడగా చూడటం లేదు.

భారత ప్రధాని బహిరంగ సభల్లోనూ, అధికార ప్రకటనల్లోనూ ప్రపంచ కమ్యూనిజంతోగానీ, చైనా దేశంలో కమ్యూనిజంతోగాని తమ కెలాంటి తగాదా లేదని అనేక సార్లు స్పష్టం చేశారు. చైనా వారింతగా రెచ్చగొట్టినా, ఆయన సామ్రాజ్యవాదుల కమ్యూనిస్టు వ్యతిరేక దుమారంతో చేరడానికి నిరాకరిస్తున్నారు.

చైనావారు తమ సంకుచిత రాజకీయ అవగాహనలను సమర్థించుకోవడానికి భూభాగాలకు సంబంధించి అతిశయోక్తులతో గూడిన తమ కోర్కెలను సాధించుకోవడానికీ, తాము సోషలిస్టు దేశమనే సాకు తీసుకోగోరుతున్నాయి.

మార్క్సిజం-లెనినిజం మనకిచ్చే అవగాహన కాని, లేదా లెనిన్ చూపెట్టిన ఈ దాహరణలుగాని యిందుకూ పూర్తి వ్యతిరేకంగా వున్నవి. చైనా సోషలిస్టు దేశమైనంత మాత్రాన, అది న్యాయమైన కోర్కెలనే ప్రతిపాదించాలిగాని, యీ వివాదంలో అసందర్భపు కోర్కెలను ప్రవేశ పెట్టడం సమర్థనీయం కాదు.

సోషలిస్టు కర్తవ్యం

చైనా సోషలిస్టుదేశం కావడం మూలాన మరో ముఖ్య సోషలిస్టు కర్తవ్యాన్నికూడా నిర్వహించాల్సి వుంది. పొరుగు దేశాలతో స్నేహ సహకార సంబంధాలను యేర్పరచేటందుకు, ఆసియా-ఆఫ్రికా సంఘీభావం పెంపొందించేందుకూ, ప్రపంచశాంతి పరిరక్షణకూ, భూభాగానికి సంబంధించి వీలైనంతవరకు సర్దుబాట్లకుగూడా చైనా సిద్ధపడవల్సి వుంటుంది.

ఎంతసేపూ తనకు రావలసిన దాని గురించే నొక్కిచెబుతూ, పట్టుబట్టడం జాతీయ బూర్జువావర్గం చేయవచ్చు. సామ్రాజ్య వ్యతిరేక ఐక్యతను సాధించే

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర

★ కథానిక ★

రవ్వలనెక్లెసు

రచన: కివులూరి

రామకృష్ణ రాకకోసం ఆరోజు కుమారి ఆతృతతో ఎదురుచూస్తోంది. ఎనిమిది అయింది. ఇంకా రాడే! ఎనిమిదన్నరయింది.

తన భర్త రాకనుగురించి పరిపరి విధాల ఆలోచిస్తూ, కూర్చుంది కుమారి. కాలు జారిపోతుందేమోనని ఆదరా, బాదరాగా సేమనుకు పరుగా తీసొచ్చి టిక్కెట్టు కొన్న ప్రయాణీకుడు, బండి గంట లేటని తెలుసుకుంటే, ఎంత నిరుత్సాహంతోనూ, చిరాకుతోనూ, కోపంతోనూ వుంటాడో కుమారికూడా అదే స్థితిలో వుంది. తన మనసులో దోబూచులాడే చిన్నకోర్కెను చెప్పేయడానికి, తన భర్త తొందరగా వస్తే బావుండుననుకున్న కోరికే, ఆయన ఆలస్యం చేశాడే - తన ఆలోచన సంగతి ఆయనకు తెలుసుంటుందా ఏం ఖర్మ అనుకుంది. ఆరోజుకు తనకు అశాభంగం తప్పదనుకుంది. దిగులుగా ఇంటికప్పువంక శూన్యంగా చూస్తూ పడుకుంది.

ఇంతలో తలుపు తట్టిన చప్పుడు. కుమారి చెవులు ఆ చప్పుడు వినని సత్యాగ్రహం చేశాయి కాబోలు. కుమారికి తలుపు తట్టినశబ్దం వినిపించలేదు. 'కుమారి, కుమారీ' అనే గట్టి కేకతో పాటు, గట్టిగా తలుపు తట్టిన చప్పుడుకు ఉలిక్కిపడి లేచింది కుమారి. పోలీసు లాఠీకి సత్యాగ్రహి లొంగిపోయినట్టు తలుపు తీసింది. రామకృష్ణ ప్రత్యక్షం.

తపస్సు చేయగా, చేయగా దేవునికి దయగల్గి ప్రత్యక్షమైతే, భక్తుడు అపరిమితానందం పొందాడన్నట్లుగా కళ్లలో చదువుతాం. కుమారి, ఇంతవరకూ తాను నిరీక్షించిన భర్త గుమ్మంలో అడుగుపెట్టగానే, నిజానికి అపరిమితానందం పొందినలుగురుల్లా ప్రవర్తిస్తే, ఆమెలో ప్రత్యేకత ఏముంటుంది గనుక?

"ఇంత పెండలాడే పూర్తిదేశాలే షికార్లు" అనేసి ముక్కు ముడుచుకొని గిరుక్కున లోనికి వెళ్ళింది కుమారి.

"ఏదో కొంప మునిగివుంటుంది - లేకపోతే ఈ దురచూపు లెందుకుంటాయి." అనుకుంటూ, రామకృష్ణ మాటమాటాడకుండా, చొక్కాతీసి గోడకు తగిలించాడు.

మరోమాట లేకుండా, కుమారి రామకృష్ణకు భోజనం వడ్డించింది. ఏదో కొంప మునిగి వుంటుందని భయపడ్డ రామకృష్ణ మనసు కుదుటపడి, పర్వాలేదురా భగవంతుడా అని భోజనం ముందు కూర్చున్నాడు. కొన్నిక్షణాలు మౌనంగా గడిచాయి.

ఆమె గదిలోనికి వెళ్ళి, పెట్టెతీసి, ఒక రవ్వల నెక్లెసు తీసింది. నెమ్మదిగా, గుమ్మంలో నుండుని, భోజనం చేస్తున్న భర్తనుద్దేశించి, "బ్రాడ్డుపోయే దాకా ఇంటికి రాకపోతే, ఒక్కదానినే ఎలా వుండ నేమిటి?" అంది.

"ఓస్, అదా నీ కోపం" అని రామకృష్ణ నవ్వగా నవ్వాడు.

"అవును - మీ మనవాళ్ళ కట్లాగే వుంటుంది లెండి" అంది అలకగా.

"నిన్నెవరు ఎత్తుకుపోయలే" అన్నాడు రామకృష్ణ.

"చాల్లెద్దురూ పరిహాసం. నాకు మాత్రం ఏంతోస్తుందేమిటి? మీ కోసం ఎంతసేపటి నుండి ఎదురుచూస్తున్నానను కున్నారో మీ కేం తెలుస్తుంది?" అంది కుమారి.

తనపై తన భార్యకు ఇంతవరకూ ప్రేమ అసేది ఉన్నదనుకున్నదే గాని, ఇంతగాఢమైన ప్రేమవున్నదని అనుకోలేదు. ఇంతకాలమూ, కుమారికి తనపై గల ప్రేమను గురించి అంత సీరియస్‌గా ఆలోచించకపోవడం తప్పే నను కున్నాడు. ఆ ముక్కు పైకి అనేస్తే, ఆడవాళ్ల ముందు పలచనైపోతానని మళ్ళీ చటుక్కున ఆలోచనతట్టి, లోలోపలే లెంపలేసుకున్నాడు.

తాను ఏదో మాట్లాడాలి కనక, ఏమీ తోచక "ఎందుకు అంతగా నిరీక్షించడం?" అని ఒక ప్రశ్న వేశాడు. నిజానికి ఈ ప్రశ్నలో ఏ ఉద్దేశ్యమూ అతనికి లేదు.

"అవునులెండి మరి - మనసు లోమాట చెప్పడం నాడే తప్పులెండి"అని ఆగ్రహ బాణాన్ని విసురుగా వదలకుండా నెమ్మదిగా వదిలింది. "ఏకోనవ్వులాట కన్నాను. అంత కోపమైతే ఎలా" అని తప్పించుకున్నాడు రామకృష్ణ.

దాంతో ఆమె సంతృప్తి చెందింది. చేతిలో వున్న నెక్లెసును భర్తకిచ్చి "ఇది బాగుందేమో చెప్పండి" అంది కుమారి ఎంతో ఆసక్తితో.

దానిని పరికించి చూచాడు. బాగానే వుంది నెక్లెసు. అందంగా తళతళా మెరుస్తూంది. అందులోనూ విద్యుద్దీపం కాంతిలో మరింతగా మెరుస్తూంది. చూస్తూ చూస్తూ అందంగాలేదని ఎలా అనగలడు? అనలేడు. అయినా అందంగా లేదందా మనిపించి దతనికి. కాని మరీ అంత పచ్చి అబద్ధమాడితే, తన మీదనున్న గౌరవభావం భార్యకు తగుకుండేమో అని కొండంత పిరికి అతని మీద విరుచుకు పడింది. అయినా, తానుగా ఇది ఎక్కడిదీ అని అడుగదలచలేదు. అందుకని,

"అమ్మదొంగా, నా కెప్పుడూ చెప్పలేదే?" అన్నాడు. తరువాత ఇంకా ఏవో అనాలనుకున్నాడు గాని, అది మాత్రం ఏదోలాగా అతనిలోనే వుండిపోయింది.

"ఏమని చెప్పాలేం?" అని ప్రశ్నించింది కుమారికూడ ఆసక్తితోనే.

"మీ నాన్నగారు చేయించారని" అని అన్నాడు కుర్చీలో కూర్చుతిప్పుకుని.

టపీమని అతని చేతులో నెక్లెసు లాగేసుకుని "మా పుట్టింటివాళ్లు ఈరకం చేయించగల్గితే, మీరీవిధంగా గేలిచేసే వాడుకాదు" అంది కుమారి.

"నన్ను చేయించమని ఎప్పుడూఅడగలేదేం:" అని రామకృష్ణ తిన్న అడుగు బోయాను" అందికొంచెం కర్కశస్వరంతో.

"వాళ్ళేమైనా అన్నారా?"

"వాళ్ళేమీ అనలేదు."

"ఇంకెందుకు నువ్వు చిన్నపోవడం?"

"వాళ్ళమెడలు కళకళ లాడుతూ, సిరిసంపదలతో తులతూగుతున్నాయి. రకరకాల నగలు; రకరకాల గాజులు ఎంత ముద్దుగా పున్నారనుకున్నారు వాళ్లు. నామెడ బోసిగా వుందేమో, వాళ్లు నన్ను పలకరించేటప్పటికి, సిగ్గుతో కుమిలిపోయాను." అంది కుమారి.

"వాళ్లున్న వాళ్లు కనక, ఎన్ని నగలయినా చేయించుకుంటారు. మన కెలా వస్తాయి? అయినా నీకుమాత్రం ఏం, రెండుకతలగాజులునీ చేతుల్ని ఉన్నాయి; మెడలో ఒక గొలుసు చాలదేమిటి? గంగిరెద్దులా మెడలో పదినగలు తగిలించాలేమిటి?" అన్నాడు కొంచెం కోపంగా.

"మనకులేనని, నగలు పెట్టుకునే వాళ్ళని గంగిరెద్దులంటారేమిటి?" అని కుమారి వాళ్ళ తరఫున వకాల్తా పుచ్చుకుంది.

"అందంకోసమే అయితే అన్ని నగలు ఎవరూ పెట్టుకోరు. అది తెలుసా!" తనకు విషయం బాగా తెలిసినట్లు రామకృష్ణ.

"అందమంటే మాలావు తెలిసినవాళ్లు బయల్దేరారులెద్దూ! ... అందంకోసం కాకపోతే, అసలీ దేనికోసమో" అని మూతిని గట్టిగా బిగించి, అతనిప్రక్కన కూర్చున్న దిలేచి,గుండెలమీద కూర్చుంది.

"వాళ్ళస్థితిగతులనుగురించిహో దాను గురించి లోకానికి తెలియచెయ్యడం కోసం" అన్నాడు రామకృష్ణ.

"చాల్లెద్దురూ మా చెప్పాలుగాని ... మరండి, మా పెద్దమ్మ మేనత్త..."

"నీకు ఏమైనా చేయిస్తా నందా?"

"చేసుకున్న వాళ్లు మీరు చేయించరుగాని, ఆమెకు పట్టిందా చేయించడానికి?"

"ఇంతకూ మీ పెద్దమ్మ ఏమంది?

"'ఏమే కుమారి, మీ ఆయన ఎంచక్కగా వుద్యోగం చేస్తున్నాడుగా - ఏనగా చేయించలేదటే?' అని అడిగే సరికి నేను మరింత పిర్రతో కుంగిపోయాను అంది కుమారి.

"చెప్పకపోయావా, తిండే పెట్టలేని మా ఆయన నగలేమి చేయిస్తాడని?"

"ఎంమాటబండీ అని? ఎంత విధం చెడిందయినా ఆమాట ఎల్లా అంటుందరకీ! — ఆమె అయినా, నన్ను అవమానించాలని అడిగిందేమిటి పాపం?... మనసుంచికే చెప్పింది? — 'పిల్లాజెల్లా లేనప్పుడే, ఇట్లాంటి ముచ్చట్లు తీరాలే పిచ్చిపిల్లా' అని చెప్పింది" అని, కుమారి, ముద్దుగా రామకృష్ణవంక చూసింది.

రామకృష్ణ ఆమె హావభావాలను పరికించి, తెలిసి, తెలిసి, కాలాంటి దరిద్రుడికి నన్ను మీ నాన్న కట్టబెట్టాడు అది నీదురదృష్టం."

"ఈ మాటలన్నీ ఎందుకండి, చేయించడానికి ష్టం లేదని చెప్పరాదూ?" ఇంట్లో ఆడవాళ్ళకైనా కాళ్ళాలంటే వంద పాశాలు చదువుతారు. మీరిష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టుకోవడంలేదా?... మీరు సిగరెట్లకూ, చీట్లాటకయితే యిష్టంవచ్చినట్లు తగలెయ్యొచ్చు కదా? అప్పుడు డబ్బులేకపోవడమూ, పేదరికం అడ్డురావు..." "అంటూ కండ్లవెంబడి నీరు పెడుతూ, అతనివైపు తిరిగి పడుకున్నదల్లా, అతనివైపుకు తిరిగిపోయింది కుమారి. రామకృష్ణ తన్ను బ్రతిమాలి, 'సరే చేయిస్తాలే' అంటాడనీ, తనను కౌగిట చేర్చుకుంటాడనీ ఆశించింది. అవునులెండి! సత్యభామ అలిగితే, కృష్ణుడంతటివాడు బ్రతిమాలడా!

చీట్లాటవిషయం ఎత్తేటప్పటికి రామకృష్ణకు కోపంవచ్చింది. అయినా తమాయించుకున్నాడు. పురుషుని ఆధిక్యత అతణ్ణి హెచ్చరించినట్లుంది. "అవును, నాయిష్టం. కోపంపాడించుకుంటాను, ఖర్చుపెడతాను" అని అతడు మరోవైపు తిరిగి పడుకున్నాడు.

ఆమెకు పెద్ద ఆశాభంగం కల్గింది. మౌనం... క్షణాలు గడిచిపోతున్నాయి. తనను పల్కరిస్తాడేమో అనుకుంటే

(మిగతా 6 వ పేజీలో)

కుష్ఠువ్యాధుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంథేరఘురామగుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

తిరుపతి, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, వాల్తేరు, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాదు, నిజామాబాదు, అనంతపురం పట్టణములకురాక!

3-2-63 ఆదివారము ఉదయము 8 గం. నుండి సా. 4 గం. వరకు
డా॥ ఆర్. గోవిందాచారి ఇంటిలో, 28, గంగూంత్ర-మందపంపేటి, (మార్కెట్ ఎదురుగ) తిరుపతి.

4-2-63 సోమవారము పగలు 1 గం. నుండి 5-2-63 మంగళవారము పగలు 12 గం. వరకు
రూం. నెం. 21, గోకుల బృందావన్ హోటల్, నెల్లూరు.

6-2-63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
రూం. నెం. 8, మాడరన్ హిందూ హోటల్, పార్కురోడ్, విజయవాడ-1

7-2-63 గురువారం ఉ॥ 8 గం. మొదలు సా॥ 5 గం. వరకు
హనుమాన్‌టాకీస్, రాజమండ్రి.

9-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
కోణార్కార్జున్ అల్లిపురం జంక్షన్, వాల్తేరు.

10-2-63 ఆదివారము ఉ॥10 గం. నుండి సా॥ 4 గం. వరకు
జి. వి. వి. రెటిగారిసత్రం, రైల్వేస్టేషన్ సమీపములో, బరంపురం.

11—2—63 సోమవారము పగలు 1 గం. నుండి సా॥ 4 గం. వరకు
వసయమంతుల పోసురాజుగారిసత్రం, తుని.

13—2—63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
రూం. నెం. 5, యూనిటోల్డింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ.

14—2—63 గురువారము పగలు 2 నుండి 15—2—63 శుక్రవారము పగలు 12 గం. వరకు.
రూం. నెం. 17, శంకర్ షేర్ హోటల్, అప్జల్‌గంజ్, గౌరిగూడ తమన్‌దగ్గర, హైదరాబాదు.

16—2—63 శనివారము ఉ॥ 8 గం. నుండి పగలు 3 గం. వరకు
రూం. నెం. 4, ఉడిపి శ్రీ కృష్ణభవన్ బోర్డింగ్ & లాడ్జింగ్ గాంధీచౌకవద్ద, నిజామాబాద్.

18—2—63 సోమవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
శాంతినివాస్ రిసైటింగ్‌రూమ్స్, అనంతపురం.

బొల్లి, మేహపుచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, వక్షవాయువు, బోదకాలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. దయాబిటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు, (కడుపునొప్పులు) నన్నపాటివారు లావగుట మొదలగు సమస్త మొండివ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. శేషలాగు కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన: దయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే ఫలము చేయబడదు. ఔషధమునకై పూర్తిపైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రూ 5/- లు.

పాతరోగులకు సలహా ఉచితము.

గమనిక:—ఔషధములు తీసికొనగోడువారు డాక్టరుగారికి పూర్తిపైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసుకోబడవు. తీసుకొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

ఫోన్ నెం. 22
టెలిగ్రామ్స్ - 'లెప్రసీ'
మార్కాపురం పోస్టు,
కర్నూలు జిల్లా, (ఏ. పి.)

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్,
పి. బి. నెం. 26.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం భవన సమూనా



జనవరి 28 న కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శంకుస్థాపన చేశారు

కళాశాలదశలోకూడా ప్రాంతీయ భాషలోనే విద్యాబోధన జరగాలి

మూడోతరగతినుండి ఇంగ్లీషును బోధించడం అనుచితమని విమర్శ

(గత సంచిక తరువాయి)

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతర్వాతిగూడ పూర్వాంధ్ర ప్రాంతంలో ఒక విద్యా విధానం, తెలంగాణా ప్రాంతంలో వేరు విద్యా విధానం వుండటం జూడదని ఆంధ్ర, తెలంగాణా పాత్య ప్రాంతీయులను సమన్వయం చేయాలని మనందరం కోరాం - ప్రభుత్వమూ నిర్ణయించింది. ఈ సమన్వయానికి కమిటీలను వేయడం, చిత్తు పిలబస్‌ను తయారు చేయడం జరిగింది. తతంగా దేశంలో జరుగుచున్న చర్యలను దృష్టిలో పెట్టుకుని, దక్షిణాదిరాష్ట్రాల విద్యామంత్రులు సమావేశాల ఫలితంగాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రం మొత్తంలోను క్రమక్రమంగా ఈ విద్యాపథకం అమలు జరగాలని నిర్ణయించింది.

ప్రాథమిక విద్య 7 ఏండ్లు.
హైయ్యర్ సెకండరీ 4 ఏండ్లు.
డిగ్రీ కోర్సు 3 ఏండ్లు.
మొత్తం 14 ఏండ్లు.

ఈ పథకాన్ననుసరించి ప్రస్తుత 8 తరగతులు, 3 తరగతులుగల ఎలిమెంటరీ, హైయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్ళ స్థానే, మిడిల్ స్కూళ్ళ స్థానే - 7 తరగతుల ప్రాథమిక విద్యా పాఠశాలలు వెలుస్తాయి. ఒకప్రక్క యీ మార్పును అమలుజరుపుతూనే, వేరొక ప్రక్క మిడిల్ స్కూళ్ళ స్థాపనకు ప్రభుత్వం ఉత్సుక్యుక్యడం జూస్తే గత చరిత్రలో 'రాజధానుల'ను మార్చిన చక్రవర్తిగుర్తుకు వస్తాడు.

ఈ పథకంలో భాషల స్థానాన్ని పరిశీలిద్దాం. ప్రాథమిక విద్యాలయాల్లో మూడవ తరగతిలో అదికూడా (1, 3 తరగతుల్లో) నేర్పబడుతున్న ప్రాంతీయ భాష (లేక మాతృభాష) కు తోడు ఆంగ్లభాష బోధన ప్రారంభమౌతుంది. ఒకటి, రెండు తరగతులలో విద్యార్థికి మాతృభాషలో అవసరమైన పునాది ఏర్పడదు. అట్టి పునాది ఏర్పడక పూర్వమే మరొక కొత్త భాష-ఇంగ్లీషును నేర్పబూనడం పరిగాడు. బ్రిటిషువారి పరిపాలనలో అమలులోనున్న 1929 ఎస్. ఎస్. ఎల్. సి. స్కీమును అనుసరించి అయినా బాల్యక తరగతిలో ఇంగ్లీషు బోధన ప్రారంభమైనా సాగేది. కాని ప్రస్తుత పథకంలో ప్రాంతీయ భాషలో బోధించడం జరగాలని నిర్ణయించడం పాపాన పడ్డారు. అన్ని దశల్లో మాతృ ప్రాంతీయభాషలో విద్యా బోధన జరగాలని పవిత్ర ఆశయానికి గొడ్డలి పెట్టయింది. కళాశాల దశలో ఆంగ్లమే బోధనా భాషగా వున్నది కాబట్టి హైయ్యర్ సెకండరీ విద్యాదశలో భాషేతర విషయాల బోధనా భాషలో మార్పు తెస్తాడని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదం. ఈ వాదన క్రొత్తదిగాదు. 1935 కు పూర్వంనుండి వున్నది కాగా, ప్రాథమిక, మాధ్యమిక విద్యా దశల్లో భాషేతర విషయాలను (తెలుగు) ప్రాంతీయ భాషలో బోధిస్తున్నామనగాన కళాశాల విద్యను గూడ ప్రాంతీయభాషలో బోధించే దానికి పత్యేక చర్యలు తీసుకోవడం సరైన ఆలోచన. కళాశాల విద్యను ప్రాంతీయ భాషలో బోధించడానికి చర్యలు తీసుకోకపోగా, ప్రాథమిక-మాధ్యమిక విద్యా దశలలో 'ఇంగ్లీషు భాషా స్థానాన్ని పెంపొందించడంలో సంతృప్తిపడేదక, సెకండరీ విద్య అంతా ఇంగ్లీషులోనే బోధించుటకు వీలున్న కల్పిస్తూన్న 'ఇంగ్లీషు పబ్లిక్ సెకండరీ స్కూళ్ళను తల్లా కొటి స్థాపిస్తూ, వీటికి గురుకులవాసాలు (రెసిడెన్షియల్)గా మార్చుటద్వారా భోజనాది ఖర్చు భరించగలిగిన విద్యార్థులకే ప్రవేశార్హత కల్పిస్తూవున్న రాష్ట్ర ప్రభుత్వ విధానం సామాన్య ప్రజలకు తోడ్పడుతుందేమో పాఠకులు ఆలోచించాలని మనవి. పేద అత్యవసరపరిస్థితుల దృష్ట్యా విద్యారంగానికి కేటాయించిన ధనంలో కోతపెట్టి అందరూ ఉపయుక్తమైన నిర్బంధ విద్యా పథకాన్ని ఒక ప్రక్క కుంచింపజేస్తూ, మరొక ప్రక్క ఒక వర్గానికి పదు పాయం కల్గించే ఈ పథకాన్ని లక్షల ఖర్చుతో పెట్టడం పజాస్వామ్యవిరుద్ధం. ప్రజాసామ్యాన్ని అంగీకరించా మంటే బోధనా భాషలుగా, ప్రదేశాలవా భాషలుగా ప్రాంతీయభాషలను అంగీకరించామన్న మాటే విద్యాసంపాదనకు విద్యార్థులందరికీ సమానావకాశాలు కల్గించడానికి (ప్రాంతీయ భాషలో విద్యా బోధన ఒక్కటే మార్గం. తద్విపరీతమైన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించడం శోచనీయం.

వివిధ దేశాలలో విదేశీ భాషా బోధన

వివిధ దేశాలలో విదేశీ భాషా బోధన ఎలా వున్నదో చూద్దాం. మొదటియార్ కమిషన్ రిపోర్టు (రు, 66 పేజీలు) ననుసరించి పరిస్థితి యిలా వున్నది: "ఫ్రాన్స్‌లో సాధారణంగా విద్యార్థి 11 వ సంవత్సరం నుండీ అన్ని సెకండరీ స్కూళ్ళలోను ఇంగ్లీషు బోధిస్తాను. జపాన్‌లో ఇంగ్లీషు భాషాబోధన సెకండరీ స్కూళ్ళలో నిర్బంధం. ఆ పైన ఆప్షనల్. ఈ జిల్లులో మొదట్లో ప్రైమరీ స్కూళ్ళలో మూడవ సంవత్సరంలో ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలను ప్రవేశపెట్టేవారు. కాని తర్వాత ఈ పద్ధతిని మార్చి, జాన్లు సంవత్సరాల (ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత సెకండరీ విద్యయొక్క మొదటి సంవత్సరంలో (ప్రవేశపెట్టడం జరుగుతున్నది. స్వీడన్‌లో ఇంగ్లీషును మొదటి ఫారంలో అనగా విద్యాయొక్క 5 వ విద్యా సంవత్సరం అంటే 11 సంవత్సరాల వయస్సులో - శిక్షణ యిస్తారు" ఆధునికంగా అభివృద్ధిచెందిన దేశాలు, మొక్కటే న్యాయమైన పరిష్కార మార్గం.

అయితే, జాతీయసమైక్యతాసంఘం వారు ప్రకటించిన 'త్రిభాషాసూత్రాన్ని' వ్యతిరేకిస్తున్నామని పాఠకులు అనుకోవచ్చు. 'త్రిభాషా'సూత్రాన్ని పూర్తిగా బలపరుస్తున్నాము. ప్రాంతీయభాష, లేక మాతృభాష, జాతీయభాష - హిందీ, అంతర్జాతీయభాష - ఆంగ్లం నేర్చుకోవలసిందే; అతిర్జాతీయభాషలుగా - ఆంగ్లం, రష్యన్, ఫ్రెంచి వగయిరాలను నేర్చి అందోళనానికి పేర్చుకోవాలని చెప్పడం యింకా న్యాయం కాగలదు. త్రిభాషా సూత్రాన్ని అమలు జరుపుటలో ప్రాంతీయ భాష, మాతృభాష, ఒకటిగానివాలు వాల్లు భాషలను మేము కోరాలి. మాతృభాష, జాతీయ భాష ఒకటే అయినవారు (హిందీ ప్రాంతం వారు) రెండు భాషలనే కోరుకుంటారు. దీని మరొక భారతీయ భాషను నేర్చుకోవాలనడమూ న్యాయమే. అనగా ఇంగ్లీషుకు ఒకభాష గానిర్బంధం గానైనా నేర్చుటకు ఎట్టి అభ్యంతరంలేదు. భాషేతర విషయాలకు ఇంగ్లీషు బోధనా భాషగా వుండుటకు మాత్రమే తీవ్ర అభ్యంతరం.

ప్రాంతీయ భాషలు దేశ సమైక్యతను పెంపొందిస్తాయి

భారతదేశ సమైక్యతకు కారణ భూతమైనదిగాన 'ఇంగ్లీషు'కు ప్రాధాన్యం యిస్తున్నామని ముఖ్యమంత్రి విజయవాడలో (ప్రసంగిస్తూ చెప్పారు. అంతటితో ఆగక, ప్రాంతీయభాషలు దేశం దిన్న చిన్న విభాగాలుగా 'బాల్కనైజ్' గావటానికి దోహదమిస్తున్నాయనే అభిప్రాయం వేశారు. ఇంతకంటే చారిత్రక అవాస్తవికత మరొకటిలేదు. ఆంగ్లేయులు భారతదేశాన్నుండి భారతదేశాన్ని విడుకోవడానికి ప్రజల భాషలలోనే దేశభక్తికి ప్రజలకును ప్రబోధించాలని, కార్యక్రమం తీసుకోవాలని గాంధీజీ జాతీయకాంగ్రెస్ సంస్థ భాషాప్రయుక్త రాష్ట్రాలుగా నిర్మాణం చేసుకుపోయింది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనను భారతజాతి కోరింది. సాధించింది. స్వాతంత్ర్య సాధన కుపకరించిన ప్రాంతీయ భాషలు, ఈ నాడు స్వాతంత్ర్య పటిష్టత కుపయోగించడం లేదంటే అది భాషల తప్పుకాదు. భాషలకు ఉపయోగించే వారి ఆలోచనల్లో తప్పుమాత్రమే!

భాష ఆలోచనల ప్రకటనకు సాధనం. భాషగాక భాషద్వారా ఏమి బోధిస్తారనే దానిపైని బట్టి ఆధారపడి వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో అనవసరం తెలుగు మాట్లాడుతాం. అంతమాత్రాన భారతసమైక్యత వున్నదా? లేదు. దీనికి - ఆర్టికి, పాంఫిలెట్, రాజకీయ అసమానత్వాలు కారణం. ఒక్క భాషను (ఇంగ్లీషు) మాత్రమే విరివిగా అమెరికన్లు, స్కాట్లాండువారు, ఐరిష్‌వారు భారతసమైక్యతతో తులతూగుతున్నారా! లేదు.

అయితే ఒక ప్రాంతంవారికి తమగా పొరుగు ప్రాంతంవారు అర్థం కాకుండా పోవడానికి ఏ దేశానికైనా ఒక జాతికు భాష వుండాలనడం సమంజసమే. ముఖ్యంగా ఆధునిక భాషా (పయోగ శాస్త్రజ్ఞులతో గూడిన భారతదేశానికి జాతీయభాషగా హిందీ అభివృద్ధి పొందేదాకా ఉన్నదీ భాష కావాలంటే అర్థమవుతుంది. కాని ప్రాంతీయ భాషలను, జాతీయభాషను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత విడనాడటం (పమాదకరం. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదిదే.

కళాశాల విద్యాబోధనకు ప్రాంతీయభాషలు తగవా?

భారతదేశ విద్యారంగంలోని పెద్దగండి-ప్రాథమిక, మాధ్యమిక దశల్లో ప్రాంతీయభాష, కళాశాల దశలో ఆంగ్లభాషగా వుండేటు. ఈ గండిని పూర్వజాతికి చాలా (ప్రయత్నాలు జరిగినై. ఈ (ప్రయత్నాల అనుభవాలల్ల తేలిన సారాంశం-కళాశాల దశలోనూ విద్యాబోధన ప్రాంతీయ భాషలో జరగాలనేదే!

(ప్రస్తుత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షులుగావున్న 'విశ్వవిద్యాలయ విద్యాసంఘం' 1950 లో యిలా అభిప్రాయపడింది. "గతంలో మాస్టరుగా అధికార భాషా స్థానాన్ని ఆక్రమిస్తూ ఇంగ్లీషు ఇక కొనసాగడానికి వీల్లేదు. ఇంగ్లీషు బానిసలు - పాలకులు - పాలితులు అని (ప్రజల్ని రెండుగా విభజిస్తోంది... ఇది (ప్రజాతంత్రానికి విరుద్ధం పరాయి భాష బోధనాభాషగా వుండటం విద్యా విషయంగా విజ్ఞాన సేకరణకు తగనిది... పాశ్చాత్యమైనంతటి త్వరలో విశ్వవిద్యాలయ స్థాయిలో, ప్రాంతీయ భాషలో విద్యా బోధన జేయాలి..."

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని మూడవ (ప్రణాళికాంతానికి కళాశాల విద్యయూడా ప్రాంతీయభాషలో బోధించేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ భాషలను అభివృద్ధి జేయడానికి ముఖ్యంగా హిందీ, తదితర భారతీయ భాషల్లో పాశ్చాత్య గ్రంథాలను, సమకాలీన గ్రంథాలను తయారుచేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ నిధుల నుపయోగించుకొని ప్రాంతీయ భాషలో గ్రంథాల తయారీకి పూనుకుంటుందా?

పారిభాషిక పదాల విషయం పరిశీలిద్దాం. డాక్టర్ డి. యస్. కొఠారి, వి. ఆర్. పట్టభద్రుల అధ్యక్షుడైన శాస్త్రీయ, సాంకేతిక పదకోశ స్థాయీ సంఘం 1962 ఆగస్టు ఆఖరికి "ఒకటిన్నర లక్షల శాస్త్రీయ, సాంకేతిక పదాలతో సహా సుమారు 8 లక్షల పదాలను రూపొందించింది. శాస్త్రీయ పదాలనింకా ఎక్కువగ రూపొందించాల్సిన అవసరాన్ని గుర్తించింది. సాంకేతిక పదజాలాన్ని రూపొందించేటప్పుడు అన్ని భారతీయభాషలను దృష్టిలో వుంచుకొన్నది. అన్ని భాషలకు అవి ఉపయోగపడేటట్టు జాగ్రత్త తీసుకోవడం జరిగింది."

కేటాయించబడిన నిధులు, తయారుగాబడిన పారిభాషిక పదాలకుతోడు భారతీయులు (వాసిన శాస్త్రీయ గ్రంథాలున్నాయి. శ్రీ మేఘనాథ సాహా (వాసిన భౌతికశాస్త్ర గ్రంథం, డాక్టరు యస్. కె. మిశ్రా (వాసిన కెమిస్ట్రీ - ఫిజిక్స్ గ్రంథాలు సోవియట్, అమెరికాల్లో ఆసేతు హిమాచలం విశ్వవిద్యాలయాల్లో వాడుకోబడుతున్నాయి. అలాగే శ్రీ వెంకటాచలం గారి రసాయనశాస్త్రంకూడ. ఇవన్నీ వారి వారి స్వంత భాషల్లో (వాసినవే. అవసరమైన యితరభాషల్లోగల గ్రంథాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేయవచ్చు. మనసుంటే మార్గంలేకపోలేదు. ఉదా॥ గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయంలో హిందీలో బోధించాలని 1952 లో ఆ యా పాధ్యక్షులు శ్రీ ఎ. పి. ఛటర్జీ, ఆయన సహచరులు నిర్ణయించుకొని, అందుకు తగిన పర్యాయపదాలన్నీ పూర్తిచేసుకోడానికి 5 సంవత్సరాలు పట్టింది. 1957 నుండీ పూర్తిగా హిందీలోనే బోధించడం (ప్రారంభించారు. శ్రీ ఛటర్జీగారు బోధించేది రసాయనశాస్త్రం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం 'ఉస్మానియా' విశ్వవిద్యాలయంలో 'ఉర్దూ'యే బోధనాభాషగావున్ను విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుకు తెస్తున్నాను.

భారతదేశం మొత్తంమీద పరిస్థితి ఏమిటన్న ప్రశ్న - 1962-63 సంవత్సర ప్రారంభంనాటికి 17 విశ్వవిద్యాలయాలు ప్రాంతీయభాషలో విద్యాబోధన చేస్తున్నాయి. 21 విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషల్లో పరీక్షా పత్రాలకు సమాధానం వ్రాసే అవకాశాలు వున్నవి. మన మూడువిశ్వవిద్యాలయాలు ఈ పట్టికలో చేరేయుకు మనం కృషిచేయాలి.

"మాతృభాషకుగల స్థానం విశిష్టమైనది"

మాతృభాష స్థానాన్ని ఏభాషా అధిగమించలేదు. ఒకప్రాంతి చెందిన ఆయ్యంగార్ ట్రస్టీ (ప్రాంతాలనుండి బిరో పాత్రు, అసియాకు వలస వచ్చారు. ఏ (ప్రాంతంలోని ఆయ్యలు ఆ (ప్రాంతంలోనే తమ భాషను పెంపొందించు కున్నారు. హిందూదేశమునకు వచ్చిన క్రైస్తవమిషనరీలు వారి వారి స్వంత భాషల్లో (వాసినవే. అవసరమైన యితరభాషల్లోగల గ్రంథాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేయవచ్చు. మనసుంటే మార్గంలేకపోలేదు. ఉదా॥ గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయంలో హిందీలో బోధించాలని 1952 లో ఆ యా పాధ్యక్షులు శ్రీ ఎ. పి. ఛటర్జీ, ఆయన సహచరులు నిర్ణయించుకొని, అందుకు తగిన పర్యాయపదాలన్నీ పూర్తిచేసుకోడానికి 5 సంవత్సరాలు పట్టింది. 1957 నుండీ పూర్తిగా హిందీలోనే బోధించడం (ప్రారంభించారు. శ్రీ ఛటర్జీగారు బోధించేది రసాయనశాస్త్రం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం 'ఉస్మానియా' విశ్వవిద్యాలయంలో 'ఉర్దూ'యే బోధనాభాషగావున్ను విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుకు తెస్తున్నాను.

భారతదేశం మొత్తంమీద పరిస్థితి ఏమిటన్న ప్రశ్న - 1962-63 సంవత్సర ప్రారంభంనాటికి 17 విశ్వవిద్యాలయాలు ప్రాంతీయభాషలో విద్యాబోధన చేస్తున్నాయి. 21 విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషల్లో పరీక్షా పత్రాలకు సమాధానం వ్రాసే అవకాశాలు వున్నవి. మన మూడువిశ్వవిద్యాలయాలు ఈ పట్టికలో చేరేయుకు మనం కృషిచేయాలి.

"మాతృభాషకుగల స్థానం విశిష్టమైనది"

మాతృభాష స్థానాన్ని ఏభాషా అధిగమించలేదు. ఒకప్రాంతి చెందిన అయ్యంగార్ ట్రస్టీ (ప్రాంతాలనుండి బిరో పాత్రు, అసియాకు వలస వచ్చారు. ఏ (ప్రాంతంలోని అయ్యలు ఆ (ప్రాంతంలోనే తమ భాషను పెంపొందించు కున్నారు. హిందూదేశమునకు వచ్చిన క్రైస్తవమిషనరీలు వారి వారి స్వంత భాషల్లో (వాసినవే. అవసరమైన యితరభాషల్లోగల గ్రంథాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేయవచ్చు. మనసుంటే మార్గంలేకపోలేదు. ఉదా॥ గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయంలో హిందీలో బోధించాలని 1952 లో ఆ యా పాధ్యక్షులు శ్రీ ఎ. పి. ఛటర్జీ, ఆయన సహచరులు నిర్ణయించుకొని, అందుకు తగిన పర్యాయపదాలన్నీ పూర్తిచేసుకోడానికి 5 సంవత్సరాలు పట్టింది. 1957 నుండీ పూర్తిగా హిందీలోనే బోధించడం (ప్రారంభించారు. శ్రీ ఛటర్జీగారు బోధించేది రసాయనశాస్త్రం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం 'ఉస్మానియా' విశ్వవిద్యాలయంలో 'ఉర్దూ'యే బోధనాభాషగావున్ను విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుకు తెస్తున్నాను.

భారతదేశం మొత్తంమీద పరిస్థితి ఏమిటన్న ప్రశ్న - 1962-63 సంవత్సర ప్రారంభంనాటికి 17 విశ్వవిద్యాలయాలు ప్రాంతీయభాషలో విద్యాబోధన చేస్తున్నాయి. 21 విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషల్లో పరీక్షా పత్రాలకు సమాధానం వ్రాసే అవకాశాలు వున్నవి. మన మూడువిశ్వవిద్యాలయాలు ఈ పట్టికలో చేరేయుకు మనం కృషిచేయాలి. అప్పుడే కళాశాల విద్యను తెలుగులో బోధించుట పూర్తి అయినట్లు కాలదు. ఇందుకు అందరం పూనుకోవాలని విజ్ఞప్తి.

పి. శ్రీరామమూర్తి

ఎం. ఎల్. సి.,

ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందిన దేశాలు పెనాటిలో వున్నాయి. వాటి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, మన పరిస్థితులకనుగుణంగా విద్యాపథకాలను మనం రూపొందించుకొని అమలు పర్చాలి గదా!

మొదలియార్ కమిటీ ఇంగ్లీషును ప్రాథమిక విద్యా దశ చివరిభాగంలో (ప్రవేశపెట్టమన్నది. అయితే, ప్రాథమిక విద్యాదశ 4 లేక 5 సంవత్సరాలుండాలన్నది. ఈ విధాన్ని దృష్ట్యా గూడ మూడవతరగతి నుండే ఇంగ్లీషు బోధన (ప్రారంభించరాదు. పైగా ఈ సంవత్సరం (62 - 63) 2,000 (ప్రాథమిక పాఠశాలల్లో దీని అమలుజరుపుతున్నామని విద్యాశాఖ లెక్కలు చెప్తున్నారు. మూడవతరగతి ఇంగ్లీషు పిలబస్ మాత్రం యిటీవలే గెజెట్‌లో (ప్రకటించబడింది. పిలబస్ లేకుండానే ఇంగ్లీషు బోధన 62 - 63 (ప్రారంభం నుండి (జూన్ నుండే) ఎలా సాగుతుందో వారికే తెలియాలి. కాగితపు కార్యక్రమాలంటే యిలాంటివే! పోనీ 2000 స్కూళ్ళతో (ప్రారంభించారు కొందాం. పిలబస్, పాఠ్య పుస్తకాలు, టీచర్లకు శిక్షణలేకుండా మిగిలిన వేలాది స్కూళ్ళలో ఎప్పుడు (ప్రవేశ పెడతారో పథకమున్నదా? ఈ 2000 స్కూళ్ళ నుండి మిగతా స్కూళ్ళకు, మిగతా స్కూళ్ళ నుండి ఈ 2000 స్కూళ్ళకు విద్యార్థులు 'రిజిస్టర్డ్ పోస్టు'పై వచ్చి చేరితే ఈ ఇంగ్లీషు బోధనలో పాఠశాలల్లో గందరగోళం రాదా? అలా మార్పిడి జరగకపోతే? ఇదంత శోచనీయ పరిస్థితి! తేలికయినదైన (మూడవ తరగతి అంటే విద్యార్థికి 7 సంవత్సరాలు నిండుతాయి) విద్యార్థులపై ఒకరకం చింత ఆలోచనలను గూర్చి పరిశోధన జరుపడం అవ్యాయం. ఇట్టి అన్యాయానికి ఒడిగట్టిన రాష్ట్ర ప్రభుత్వ దర్శన గర్హనీయం.

ఇంగ్లీషు బోధనా భాషగాగల మాధ్యమిక విద్యా గురుకులాలు

పై ఆలోచనకు మించిన ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి కల్గింది. పాశ్చాత్యులిన ఉచిత నిర్బంధ (ప్రాథమిక విద్యావ్యాప్త పథకాన్ని నేర్పిన్న రాష్ట్ర ప్రభుత్వం సెకండరీ దశలో ప్రత్యేక సదుపాయాలు పరిశీలించాలని ఒక కర్రలనికి కేటాయించాలట మే ఈ దురదృష్టకరమైన ఆలోచన. కళాశాల విద్యను ప్రాంతీయ భాషలో బోధించే దానికి పత్యేక చర్యలు తీసుకోవడం సరైన ఆలోచన. కళాశాల విద్యను ప్రాంతీయ భాషలో బోధించడానికి చర్యలు తీసుకోకపోగా, ప్రాథమిక-మాధ్యమిక విద్యా దశలలో 'ఇంగ్లీషు భాషా స్థానాన్ని పెంపొందించడంలో సంతృప్తిపడేదక, సెకండరీ విద్య అంతా ఇంగ్లీషులోనే బోధించుటకు వీలున్న కల్గిస్తూన్న 'ఇంగ్లీషు పబ్లిక్ సెకండరీ స్కూళ్ళను తల్లా కొటి స్థాపిస్తూ, వీటికి గురుకులవాసాలు (రెసిడెన్షియల్)గా మార్చుటద్వారా భోజనాది ఖర్చు భరించగలిగిన విద్యార్థులకే (ప్రవేశార్హత కల్గిస్తూవున్న రాష్ట్ర (ప్రభుత్వ విధానం సామాన్య (ప్రజలకు తోడ్పడుతుందేమో పాఠకులు ఆలోచించాలని మనవి. పేద అత్యవసరపరిస్థితుల దృష్ట్యా విద్యారంగానికి కేటాయించిన ధనంలో కోతపెట్టి అందరూ ఉపయుక్తమైన నిర్బంధ విద్యా పథకాన్ని ఒక ప్రక్క కుంచింపజేస్తూ, మరొక ప్రక్క ఒక వర్గానికి పదు పాయం కల్గించే ఈ పథకాన్ని లక్షల ఖర్చుతో పెట్టడం పజాస్వామ్యవిరుద్ధం. (ప్రజాసామ్యాన్ని అంగీకరించా మంటే బోధనా భాషలుగా, ప్రదేశాలవా భాషలుగా ప్రాంతీయభాషలను అంగీకరించామన్న మాటే విద్యాసంపాదనకు విద్యార్థులందరికీ సమానావకాశాలు కల్గించడానికి (ప్రాంతీయ భాషలో విద్యా బోధన ఒక్కటే మార్గం. తద్విపరీతమైన పథకాలను రాష్ట్ర (ప్రభుత్వం రూపొందించడం శోచనీయం.

ప్రాంతీయ భాషలు దేశ సమైక్యతను పెంపొందిస్తాయి

భారతదేశ సమైక్యతకు కారణ భూతమైనదిగాన 'ఇంగ్లీషు'కు ప్రాధాన్యం యిస్తున్నామని ముఖ్యమంత్రి విజయవాడలో (ప్రసంగిస్తూ చెప్పారు. అంతటితో ఆగక, ప్రాంతీయభాషలు దేశం దిన్న చిన్న విభాగాలుగా 'బాల్కనైజ్' గావటానికి దోహదమిస్తున్నాయనే అభిప్రాయం వేశారు. ఇంతకంటే చారిత్రక అవాస్తవికత మరొకటిలేదు. ఆంగ్లేయులు భారతదేశాన్నుండి భారతదేశాన్ని విడుకోవడానికి (ప్రజల భాషలలోనే దేశభక్తికి (ప్రజలకును (ప్రబోధించాలని, కార్యక్రమం తీసుకోవాలని గాంధీజీ జాతీయకాంగ్రెస్ సంస్థ భాషాప్రయుక్త రాష్ట్రాలుగా నిర్మాణం చేసుకుపోయింది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనను భారతజాతి కోరింది. సాధించింది. స్వాతంత్ర్య సాధన కుపకరించిన ప్రాంతీయ భాషలు, ఈ నాడు స్వాతంత్ర్య పటిష్టత కుపయోగించడం లేదంటే అది భాషల తప్పుకాదు. భాషలకు ఉపయోగించే వారి ఆలోచనల్లో తప్పుమాత్రమే!

భాష ఆలోచనల (ప్రకటనకు సాధనం. భాషగాక భాషద్వారా ఏమి బోధిస్తారనే దానిపైని బట్టి ఆధారపడి వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో అనవసరం తెలుగు మాట్లాడుతాం. అంతమాత్రాన భారతసమైక్యత వున్నదా? లేదు. దీనికి - ఆర్టికి, పాంఫిలెట్, రాజకీయ అసమానత్వాలు కారణం. ఒక్క భాషను (ఇంగ్లీషు) మాత్రమే విరివిగా అమెరికన్లు, స్కాట్లాండువారు, ఐరిష్‌వారు భారతసమైక్యతతో తులతూగుతున్నారా! లేదు.

అయితే ఒక (ప్రాంతంవారికి మరొక (ప్రాంతంవారు అర్థం కాకుండా పోవడానికి ఏ దేశానికైనా ఒక జాతికు భాష వుండాలనడం సమంజసమే. ముఖ్యంగా ఆధునిక భాషా (పయోగ శాస్త్రజ్ఞులతో గూడిన భారతదేశానికి జాతీయభాషగా హిందీ అభివృద్ధి పొందేదాకా ఉన్నదీ భాష కావాలంటే అర్థమవుతుంది. కాని ప్రాంతీయ భాషలను, జాతీయభాషను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత విడనాడటం (ప్రమాదకరం. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదిదే.

కళాశాల విద్యాబోధనకు ప్రాంతీయభాషలు తగవా?

భారతదేశ విద్యారంగంలోని పెద్దగండి-ప్రాథమిక, మాధ్యమిక దశల్లో ప్రాంతీయభాష, కళాశాల దశలో ఆంగ్లభాషగా వుండేటు. ఈ గండిని పూర్వజాతికి చాలా (ప్రయత్నాలు జరిగినై. ఈ (ప్రయత్నాల అనుభవాలల్ల తేలిన సారాంశం-కళాశాల దశలోనూ విద్యాబోధన ప్రాంతీయ భాషలో జరగాలనేదే!

(ప్రస్తుత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షులుగావున్న 'విశ్వవిద్యాలయ విద్యాసంఘం' 1950 లో యిలా అభిప్రాయపడింది. "గతంలో మాస్టరుగా అధికార భాషా స్థానాన్ని ఆక్రమిస్తూ ఇంగ్లీషు ఇక కొనసాగడానికి వీల్లేదు. ఇంగ్లీషు బానిసలు - పాలకులు - పాలితులు అని (ప్రజల్ని రెండుగా విభజిస్తోంది... ఇది (ప్రజాతంత్రానికి విరుద్ధం పరాయి భాష బోధనాభాషగా వుండటం విద్యా విషయంగా విజ్ఞాన సేకరణకు తగనిది... పాశ్చాత్యమైనంతటి త్వరలో విశ్వవిద్యాలయ స్థాయిలో, ప్రాంతీయ భాషలో విద్యా బోధన జేయాలి..."

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని మూడవ (ప్రణాళికాంతానికి కళాశాల విద్యయూడా ప్రాంతీయభాషలో బోధించేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ భాషలను అభివృద్ధి జేయడానికి ముఖ్యంగా హిందీ, తదితర భారతీయ భాషల్లో పాశ్చాత్య గ్రంథాలను, సమకాలీన గ్రంథాలను తయారుచేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ నిధుల నుపయోగించుకొని ప్రాంతీయ భాషలో గ్రంథాల తయారీకి పూనుకుంటుందా?

పారిభాషిక పదాల విషయం పరిశీలిద్దాం. డాక్టరు డి. యస్. కొఠారి, వి. ఆర్. పట్టభద్రుల అధ్యక్షుడైన శాస్త్రీయ, సాంకేతిక పదకోశ స్థాయీ సంఘం 1962 ఆగస్టు ఆఖరికి "ఒకటిన్నర లక్షల శాస్త్రీయ, సాంకేతిక పదాలతో సహా సుమారు 8 లక్షల పదాలను రూపొందించింది. శాస్త్రీయ పదాలనింకా ఎక్కువగ రూపొందించాల్సిన అవసరాన్ని గుర్తించింది. సాంకేతిక పదజాలాన్ని రూపొందించేటప్పుడు అన్ని భారతీయభాషలను దృష్టిలో వుంచుకొన్నది. అన్ని భాషలకు అవి ఉపయోగపడేటట్టు జాగ్రత్త తీసుకోవడం జరిగింది."

కేటాయించబడిన నిధులు, తయారుగాబడిన పారిభాషిక పదాలకుతోడు భారతీయులు వ్రాసిన శాస్త్రీయ గ్రంథాలున్నాయి. శ్రీ మేఘనాథ సాహా (వాసిన భౌతికశాస్త్ర గ్రంథం, డాక్టరు యస్. కె. మిశ్రా (వాసిన కెమిస్ట్రీ - ఫిజిక్స్ గ్రంథాలు సోవియట్, అమెరికాల్లో ఆసేతు హిమాచలం విశ్వవిద్యాలయాల్లో వాడుకోబడుతున్నాయి. అలాగే శ్రీ వెంకటాచలం గారి రసాయనశాస్త్రంకూడ. ఇవన్నీ వారి వారి స్వంత భాషల్లో (వాసినవే. అవసరమైన యితరభాషల్లోగల గ్రంథాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేయవచ్చు. మనసుంటే మార్గంలేకపోలేదు. ఉదా॥ గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయంలో హిందీలో బోధించాలని 1952 లో ఆ యా పాధ్యక్షులు శ్రీ ఎ. పి. ఛటర్జీ, ఆయన సహచరులు నిర్ణయించుకొని, అందుకు తగిన పర్యాయపదాలన్నీ పూర్తిచేసుకోడానికి 5 సంవత్సరాలు పట్టింది. 1957 నుండీ పూర్తిగా హిందీలోనే బోధించడం (ప్రారంభించారు. శ్రీ ఛటర్జీగారు బోధించేది రసాయనశాస్త్రం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం 'ఉస్మానియా' విశ్వవిద్యాలయంలో 'ఉర్దూ'యే బోధనాభాషగావున్ను విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుకు తెస్తున్నాను.

భారతదేశం మొత్తంమీద పరిస్థితి ఏమిటన్న ప్రశ్న - 1962-63 సంవత్సర ప్రారంభంనాటికి 17 విశ్వవిద్యాలయాలు ప్రాంతీయభాషలో విద్యాబోధన చేస్తున్నాయి. 21 విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషల్లో పరీక్షా పత్రాలకు సమాధానం వ్రాసే అవకాశాలు వున్నవి. మన మూడువిశ్వవిద్యాలయాలు ఈ పట్టికలో చేరేయుకు మనం కృషిచేయాలి. అప్పుడే కళాశాల విద్యను తెలుగులో బోధించుట పూర్తి అయినట్లు కాలదు. ఇందుకు అందరం పూనుకోవా